ప్రజాశక్తి
గురువారం 21 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఆయువు తీసిన అప్పులు

రుణం తీర్చలేక రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నమ్ముకున్న వ్యవసాయం నష్టాలు మిగిల్చింది.. మళ్లీ మళ్లీ సాగు చేసినా.. నష్టాలు ఎక్కువయ్యాయి తప్ప అప్పులు తీరే మార్గం కనిపించలేదు. అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిడి తీవ్రమవడంతో పొలంలోనే పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన యర్రగొండపాలెం మండలం, గంగుపల్లిలో జరిగింది.

గంగుపల్లికి చెందిన అబ్బు రామయ్య(64)కు రెండున్నర ఎకరాల పొలం ఉంది. ఈ ఏడాది రెండు ఎకరాల్లో మిరప సాగు చేయగా.. రూ.రెండు లక్షలు దాకా పెట్టుబడి కోసం అప్పు చేశాడు. పాత వాటితో కలిసి మొత్తం రూ.10 లక్షల అప్పు తేలింది. తోటంతా తెగులు సోకి ఎందుకూ పనికి రాకుండా పోవడంతో రూ.పది లక్షలు అప్పు ఎలా తీర్చాలంటూ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గత్యంతరం లేక పొలానికి వెళ్లి పురుగు మందు తాగి.. ఆత్మహత్య చేసుకున్నాడు. రామయ్యకు భార్య, ఇద్దరు సంతానం. ఇద్దరు సంతానానికీ పెళ్లిళ్లయ్యి.. వేరుగా ఉంటున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వేతనాలు పెంచకపోతే..

బిచ్చమెత్తుకొని బతకాల్సిందే..

ఒంగోలులో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

దర్నాలో చిన్నారులతో సమ్మెలో పాల్గొన్న తల్లి

- భిక్షాటన చేస్తూ అంగన్‌వాడీల నిరసన
- తొమ్మిదో రోజూ విజయవంతంగా సమ్మె
- కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలతో పాటు సమగ్ర శిక్ష ఉద్యోగులు, పెన్షనర్లు, మెడికల్ ఉద్యోగుల ఆందోళనలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె తొమ్మిదో రోజు విజయవం తంగా సాగింది. జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్నారు. అన్ని ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో కూర్చున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ అక్కడే ఉండి వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం వేతనాలు పెంచకపోతే బిచ్చమెత్తుకొని బతకాల్సిందేనంటూ.. అంగన్‌వాడీలు ప్రకాశం, బాపట్ల జిల్లాలో అధిక చోట్ల భిక్షాటన చేసి.. నిరసన తెలిపారు. బాపట్లలో చెవిలో పూలతో నిరసన తెలియ జేశారు. నిజాంపట్నం, కొల్లూరు, పంగులూరులో సమ్మె శిబిరం వద్దే అంగన్‌వాడీలు వంటావార్పు చేసి.. నిరసన తెలిపారు.

ప్రభుత్వం ఏదో ఒక రోజున తమ గోడు ఆలకించకపోతుందా? అనే ఆలోచనలోనే అంగన్‌వాడీలు ▶ 2లో

బాపట్లలో చెవిలో పూలతో అంగన్‌వాడీల నిరసన

సమ్మెలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

▶ 2లో

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

విద్యుత్ పొదుపు అందరి బాధ్యత

కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్‌ను పొదుపుగా వాడటం అందరి బాధ్యతని కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ అన్నారు. విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చర్చి సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు విద్యుత్ పొదుపు ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఎస్.ఈ. సత్యనారాయణ, ఈఈలు, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రచురణకు

రాజకీయ పార్టీలు సహకరించాలి

ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రచురించడానికి రాజకీయ పార్టీల ప్రతి నిధులు సహకరించాలని ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఓటర్ల జాబితా ప్రచురిం చడానికి తీసుకోవలసిన చర్యలపై రాజ కీయ పార్టీల ప్రతినిధులు, అధి కారులతో ఓటర్ల జాబితా పరిశీల కులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరి శీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పుల కోసం అన్ని రకాల దరఖాస్తులు లక్షా 82 వేలా 816 వచ్చాయన్నారు. ఇంకా 11,124 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. జిల్లాలో ఫారం-6లు 2,148 దరఖాస్తులు, ఫారం-7లు 7,980 దరఖాస్తులు, ఫారం-8లు 996 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు ఈ నెల 25 తేదీలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో జనవరి 5 నాటికి ఓటర్ల జాబితా ప్రచురించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలా భాస్కర్

వేతనాలు పెంచకపోతే.. బిచ్చమెత్తుకొని బతకాల్సిందే.!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకూ సమ్మె విరమించే యోచనలో మాత్రం కనిపించడం లేదు. అదే పట్టుదలతో ఉన్నారు. సమ్మెతో అన్ని కేంద్రాలూ మూతపడ్డాయి. తెరిచినా ఫలితం లేదు. బుధవారం నాడు జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ వద్ద ఇదే తరహా కార్యక్రమం చేపట్టారు. వేలాది మంది అంగన్‌వాడీలు సమ్మెలోఉన్నా జిల్లా నేతలకు పట్టలేదు. రాజకీయ వ్యవహారాలు తప్ప మరేమీ పట్టడం లేదనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. అంగన్‌వాడీల సమ్మెతో వచ్చే ఎన్నికల్లో నష్టం జరుగుతుందనే అభిప్రాయాన్ని కూడా సిఎం జగన్‌కు చెప్పలేకపోతున్నారు. ఎవరూ సమ్మెపై నోరువిప్పడం లేదు. ఇచ్చిన హామీని అమలుచేయాలని మాత్రమే కోరుతున్నారు. న్యాయమైన డిమాండ్ కావడంతో పాలకపక్ష నేతలు కూడా ఏమీ చెప్పలేకపోతున్నారు. చివరికి అంగన్‌వాడీలు భిక్షాటనతో నిరసన తెలియజేయాల్సిన పరిస్థితికి తెచ్చారు. మరో వైపు సమ్మెకు అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు సంఘీభావం తెలిపాయి. లబ్ధిదారులు కూడా మద్దతుగా అనేకచోట్ల సమ్మెలో భాగస్వాములయ్యారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. మొద్దు నిద్ర ప్రదర్శిస్తోంది. మరోవైపు ప్రభుత్వంపై ఆందోళనలు చేసే వర్గాలు కూడా పెరుగుతున్నాయి. బుధవారం నాడు కలెక్టరేట్ ఎదుట రోడ్డు ధర్నాలతో కిటకిటలాడింది. అంగన్‌వాడీలు భారీ సంఖ్యలో వచ్చారు. వీళ్లంతా సమ్మెలో కూర్చున్నారు. పక్కనే సర్వశిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరవధిక సమ్మెకు దిగారు. పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోసం అక్కడే ధర్నా చేపట్టారు. వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు ర్యాలీగా వచ్చి ధర్నా చేపట్టారు. ఇలా ధర్నాలు, సమ్మెలతో కలెక్టరేట్ ప్రాంతం దద్దరిల్లింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయనందునే వీళ్లంతా ఏదోరూపంలో ఆందోళనలు చేపట్టారు. ఇవి ఎందుకు జరుగుతున్నాయనే దానిపై ప్రభుత్వం నుంచి ఆలోచనే కనిపించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఆయావర్గాలకు ఇచ్చిన హామీలు అమలుచేయాల్సిన అవసరం ఉంది.

22న పుస్తకావిష్కరణ

సంతనూతలపాడు : సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని బివి. సుబ్బయ్య హైస్కూల్ తెలుగు భాషోపాధ్యాయుడు గొర్రెపాటి నాగేశ్వర రావు రచించిన నాగేశ్వర ప్రశ్న శతకం పుస్తకాన్ని ఈనెల 22న ఆవిష్కరించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మరియు సెక్రటరీ బి కోటిలింగం తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సంధిరెడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. పుస్తకావిష్కరణలో సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

విత్తన శుద్ధితో పంటలకు రక్షణ

కొత్తపట్నం : మండల పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన రఘుపతి, కేశవరపు రామకష్ణ, సుబ్బారెడ్డి అనే రైతులు ప్రకతి వ్యవసాయ పద్ధతిలో బీజామతంతో శనగలను విత్తనశుద్ధి చేసి పొలంలో ఎదబెట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ఇన్‌ఛార్జి మాట్లాడుతూ విత్తన శుద్ధి చేయడం ద్వారా వేరు వ్యవస్థ బలపడుతుందన్నారు. తద్వారా వేరుకుళ్లు, కాండం కుళ్లు తెగులు పంటలకు సోకదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి మాధురి చౌదరి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు మండల పరిధిలోని ముప్పలపాడు గ్రామ సచివాలయ విఆర్‌ఒ నరసయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వలసల నివారణకు ఉపాధి పని దినాలకు 200 రోజులకు పెంచాలన్నారు. గ్రామాల్లోని కరువు పరిస్థితులపై అధికారులు దష్టి సాధించి ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్లి రైతులు, కూలీలను ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం విడుదల చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షుడు పోతురాజు మంగయ్య, రైతు సంఘం మండల నాయకులు సూర్రెడ్డి రమణారెడ్డి, దిరిశినం వెంకటేశ్వర రెడ్డి, చిన్నయ్య,రవి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని పాకల గ్రామంలో సముద్ర తీరం వద్ద నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు మానవత మండల శాఖ ఆధ్వర్యంలోబుధవారం నిత్యావసరాలు అందజేశారు. నిరుపేద మత్స్యకారులకు బియ్యం, కందిపప్పు, నూనె పాకెట్లు, చింతపండు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. హరిబాబు, సర్పంచి సైకం చంద్రశేఖర్, మందలపు బాబూ రావు, న్యాయవాది బక్కముంతల వెంకటేశ్వర్లు, మానవత సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి మందలపు బాబూరావు , మానవత సంస్థ చైర్మన్ జెట్టి సూర్య చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షుడు పాకల కోటేశ్వరరావు , కోటపాటి నారాయణ, ఎం.నరసింహారావు, సునీల్ రెడ్డి , పాకల రాఘవరావు , ఆళ్ల రమణారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న డాక్టర్ హరిబాబు

వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి

ప్రజాశక్తి-కనిగిరి

హనుమంతునిపాడు నుంచి వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఆందోళన పాల్గొనేందుకు వెళ్తూ ఆటో ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ పరామర్శించారు.దాసలపల్లి అంగనవాడీ కార్యకర్త రాయ వరలక్ష్మి, కోటగుండ్ల అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్ మల్కాపురం విష్ణు ప్రియను పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ బాధితులకు వైద్య ఖర్చును ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ తరపున బాధిత కుటుంబాలను ాఅండగా ఉంటామని తెలిపారు. బాధితులను పరామర్శించిన వారిలో సిఐటియు నాయకుడు పిసి. కేశవరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర తదితరులు ఉన్నారు.

క్షతగాత్రురాలిని పరామర్శిస్తున్న ఈదర అన్నపూర్ణ

శంకుస్థాపనలో దుంపా చెంచిరెడ్డి

ముఖద్వారానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడులోని జగనన్న కాలనీ వద్ద రూ.14 లక్షలతో నిర్మించతలపెట్టిన రెండు ముఖద్వారాలకు వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, నాయకులు వల్లెపు శ్రీను,ఎన్.రాజబాబు దర్శి ప్రేమ్‌చంద్, దుంపా అజయ్ కుమార్‌రెడ్డి, తలారి కోటయ్య, వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌ల్యాండ్ అవకాశం కల్పించాలని వినతి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని రేగుల చెలుక గ్రామపంచాయతీలో అర్హత కలిగిన రైతుల భూములను వెబ్‌ల్యాండ్ నిలిపివేశారని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామ సర్పంచి బత్తుల కష్ణకుమారి రమణయ్య కోరారు. అర్హత కలిగిన భూములకు వెబ్‌ల్యాండ్ అవకాశం కల్పించాలని కోరుతూ రైతులతో కలిసి ఆర్ఐ శ్రీధర్‌బాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం భూ ఆక్రమణలు జరిగాయన్నా కారణంలో రైతులకు సంబంధించిన అన్ని సర్వే నెంబర్లకు వెబ్‌ల్యాండ్ నిలిపి వేసినట్లు తెలిపారు. దీంతో రైతులు బ్యాంకులో రుణాలు, గోల్డ్ లోన్లు రెన్యువల్ చేసేకొనేందుకు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై అనేక సార్లు తహాశీల్దారు, జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించినట్లు తెలిపారు. గత సోమవారం ఒంగోలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి రైతు సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హత కలిగిన భూములకు వెబ్లాన్ అవకాశం కల్పించాలని సర్పంచి, గ్రామ రైతులు కోరుతున్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సర్పంచి

డాక్యుమెంట్స్ పోయినవి

ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా కారంచేడు మండలం నాయుడు వారి పాలెం గ్రామానికి చెందిన నాయుడు నాగేంద్రమ్మ W/o వెంకట్రావుకు సంబంధించిన స్థిరాస్తి డాక్యుమెంట్లు పోయినవి. నా స్వగ్రామము నాయుడువారిపాలెం నుంచి డాక్యు మెంట్లు సంబంధించిన బ్యాగ్ తీసుకొని కారంచేడు బస్టాంప్ ది:17-12-2023వ తేదీన ఆటోలో ప్రయాణించుచుండగా బ్యాగ్ తో సహా డాక్యుమెంట్లు పోయినవి. మా తల్లి గారైన కొమ్మినేని నారాయణమ్మ W/o సత్యనారాయణ గిఫ్టుగా వ్రాసి ఇచ్చిన సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దర్శి లో డాక్యుమెంట్ నెంబర్ 6245/2016 గల ముండ్లమూరు మండలం బట్లపల్లి గ్రామముకు చెందిన 256/2 సర్వేనెంబర్ కు చెందిన రెండు ఎకరాల విస్తీర్ణం గల ఆ డాక్యుమెంట్ దొరికిన వారు ఎవరైనా ఈ క్రింది మా చిరునామా కు చేర్చ వలసినదిగా ప్రార్థిస్తున్నాము.

ఇట్లు
నాయుడు నాగేంద్రమ్మ
W/o వెంకట్రావు.
నాయుడువారిపాలెం గ్రామం
కారంచేడు మండలం
సెల్ నెంబర్ **9985173932.**

డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ రెడ్రసల్ ఫోరమ్ ఒంగోలు

CC No: 50/2023

గోపు సాంబశివరావు ....కంప్లైనెంట్
మరియు
ఎన్.వి.సత్యనారాయణ మరియు ఇతరులు
... ప్రతివాదులు

నోటీసు

To

R2) శ్రీ బాలాజీ ప్రమోటర్స్ ప్రోపరేటర్ కొత్త రమాదేవి.

R3) కొత్త రమాదేవి భర్త శ్రీరామ్‌మూర్తి

పై వారి అందరి చిరునామా గాంధీనగర్, చీరాల

పై నెంబరు కేసులో శ్రీయుతులు కన్స్యూమర్ ఫోరం వారు మీకు నోటీసులు పంపించి ననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున మీ నోటీసు నిమిత్తమై పై ఫోరం వారు వాయిదా వేసి ఉన్నారు తేదీ :29-12-2023న ఉదయం గం. 10.30లకు సదరు ఫోరంలో మీరు హాజరు కావలసియున్నది లేనియెడల మీపరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది

ఒంగోలు
తేది : 19-12-2023

ఇట్లు
Y.సాయిబాబు
కంప్లైనెంట్ తరపున అడ్వకేట్
ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

S.O.P.NO.6/2023

పఠాన్ తహెర మరియు 2 ఇతరులు ....పిటీషనర్
మరియు
షేక్ బిబిజాన్ మరియు 3 ఇతరులు...రెస్పాండెంట్స్

To

R1) షేక్ బీబీజాన్ మొదటి భర్త (లేటు) మహబూబ్, ఇస్లాంపేట 4వ లైను, ఒంగోలు, ప్రకాశంజిల్లా,

R3) షేక్ హలీమాబి,భర్త షేక్ దావూద్ గౌతమ్ మోడల్ స్కూలు దగ్గర, గోపాల్ నగరం 4వ లైను, ఒంగోలు, ప్రకాశంజిల్లా,

పై నెంబరు గల పిటీషన్ లో కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది.02-01-2024 నకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం గం.10-30ని.కు పైతెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించ బడునని తెలియ చేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేది : 18-12-2023
స్థలం : ఒంగోలు.

ఇట్లు
యస్. రవికుమార్,
న్యాయవాది, చాంబర్ నెం : 2,
న్యాయవాది సదన్,
జిల్లా కోర్టు ప్రాంగణము, ఒంగోలు
సెల్ నెం : **9550126957.**

ప్రజాశక్తి 3
గురువారం 21 డిసెంబర్ 2023

జగనన్నతోనే సామాజిక సాధికారత

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి -కనిగిరి

జగనన్నతోనే సామాజిక సాధికారత సాధ్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కనిగిరి ఎఎంసి పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో ముఖఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన చంద్రబాబును నమ్మవద్దని తెలిపారు. సీట్లు మార్పు చేస్తుంటే విమర్శలు చేయడం సరికాదన్నారు. సొంత నియోజకవర్గాలను వదిలి చంద్రబాబు కుప్పంలో, బాలకష్ణ హిందూపురంలో ఎందుకు పోటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎల్లో మీడియా టిడిపిని అధికారంలో కూర్చోబెట్టి దోచుకోవాలని చూస్తుందని విమర్శించారు. వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా తనను నియమించడం పట్ల కూడా విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కొండపి ప్రజలు తనను ఆదరిస్తున్నారన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో ఆదరించి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం ఎఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. తొలుత సిఎం జగన్ జన్మదినం , సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్, వైసిపి శ్రేణులు సత్కరించారు. అనంతరం పాస్టర్ల దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, ఎంపిపి గాయం సావిత్రి, దంతులూరి ప్రకాశం, మూడమంచు వెంకటేశ్వర్లు, జఫన్య, నాయకులు తమ్మినేని సుజాత రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, డాక్టర్ పెరుగు మురళీకష్ణ, ఓకేరెడ్డి, దేవకీ వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసులు, బుజ్జి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఎఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారంలో మంత్రి సురేష్

బత్తుల సుప్రజారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎపిఎస్‌ఆర్‌టిసి నెల్లూరు జోన్ చైర్మన్‌గా రెండోసారి బత్తుల సుప్రజారెడ్డి నియమితులయ్యారు. తన నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ సాయిరెడ్డి, మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి, టిడిడి మాజీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.

సుప్రజారెడ్డికి సన్మానం

ఎపిఎస్ ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్మన్‌గా నియమితులైన బత్తుల సుప్రజా రెడ్డి, డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డిని వైసిపి నాయకులు బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర సెక్రెటరీ శీలం రాము, మాజీ సర్పంచి చుక్కా కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ నౌషాద్‌బాషా, చొప్పర వెంకన్న, కొక్కిలిగడ్డ హనుమంతరావు, చొప్పర కిరణ్ పాల్గొన్నారు.

సుప్రజారెడ్డి,అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ఢిల్లీ నుంచి నలుగురికి పిలుపు

ఇద్దరు హాజరు.. ఇద్దరు డుమ్మా

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గానికి నలుగురు వైసిపి నాయకులను ఢిల్లీకి నలుగురిని ఆహ్వానించారు. ఇద్దరు హాజరుకాగా, ఇద్దరు డుమ్మా కొట్టారు. గతంలో వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా పనిచేసి వరికూటి అశోక్‌బాబును ప్రస్తుతం బాపట్ల జిల్లా వేమూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా నియమించారు. యర్రగొండపాలెం ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చూస్తున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమలపు సురేష్‌ను కొండపి ఇన్‌ఛార్జిగా నియమించారు. గతంలో కొండపి నుంచి పోటీ చేసిన ఓడిపోయిన సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్ రావు, మాజీ ఇన్‌ఛార్జి, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య కొండపి సీటు కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే ఆదిమూలపు సురేష్‌ను ఇన్‌ఛార్జిగా నియమించడంతో సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు రాష్ట్రంలో మాలలకు అన్యాయం జరుగుతుందని యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆయన తన మనసులో మాటను బయటపెట్టారు. కొండపి ఇన్‌ఛార్జిగా దిమూలపు సురేష్‌ను నియమించడంతో కొండపి సీటుపై ఆశలు పెట్టుకున్న జూపూడి ఆశలపై నీళ్ల చల్లినట్లు అయ్యింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన డాక్టర్ మాదాసి వెంకయ్య కొండపి సీటుపై ఆశలు పెట్టుకున్నారు. సీటు వస్తే పరిస్థితి లేకపోవడంతో డాక్టర్ వెంకయ్య పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ఢిల్లీకి రావాలని మంత్రి సురేష్, వరికూటి అశోక్‌బాబు, డాక్టర్ వెంకయ్య, జూపూడికి కబురు పంపారు. మంత్రి సురేష్ , వరికూటి అశోక్ బాబు మాత్రమే ఢిల్లీకి వెళ్లారు. జూపూడి ప్రభాకర్ రావు, డాక్టర్ మాదాసి వెంకయ్య వెళ్లలేదు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి కొండపి నియోజక వర్గంలో నెలకొన్న పార్టీ పరిస్థితులపై మంత్రి, వరికూటితో చర్చించినట్లు తెలిసింది. సిఎం సమక్షంలో జూపూడి ప్రభాకర్ రావు, డాక్టర్ మాదాసి వెంకయ్య, వరికూటి, మంత్రితో మరో సారి సమావేశం నిర్వహించి కొండపిలో గ్రూపులు లేకుండా చూస్తామని విజయ్ సాయి రెడ్డి తెలిపినట్లు తెలిసింది.



విజయసారెడ్డితో మంత్రి , వరికూటి

క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని స్మార్ట్ జన్‌గ్లోబల్ స్కూల్‌లో సెమీక్రిస్మస్ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎంసిఎస్.శాస్త్రి మాట్లాడుతూ గ్లోబల్ ఫెస్టివల్ అయిన క్రిస్మస్ ప్రాధాన్యతను గూర్చి వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ గీతారాణి మాట్లాడుతూ జీసస్ క్రైస్ట్ జన్మదిన మైన క్రిస్మస్ పండుగ ప్రపంచ ప్రఖ్యాతి గాంచినదని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ ప్రేమ, కరుణ, త్యాగానికి సింబల్ అని పేర్కొన్నారు. అనంతరం బాలబాలికలు వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి కిడ్స్‌కి,పేరెంట్స్, సిబ్బందికి పంపిణీ చేశారు.

కొనకనమిట్ల : కొనమిట్లలోని ఎఎ పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వమించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ డాంగే షరీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాయం కాశిరెడ్డి, ఉపాధ్యాయులు ఎస్‌కె.మస్తాన్, సాయిలక్ష్మి, రహీం, పిఎంసి చైర్మన్ చేబ్రోలు నాగమణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : స్థానిక వైఎస్‌ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో ఎపిఎం నారాయణ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి, వైసిపి మహిళా అధ్యక్షురాలు కస్టాల బేబీ, సిసిలు గాలిమోటు అశోక్ కుమార్, శ్రీనివాసులు, విఎఒలు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రహీం బాషాకు సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

సాయిబాబా కారు స్టాండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సెక్రటరీ షేక్ రహీం బాషాను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారు స్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

22న వెలిగండ్లలో స్పందన

ప్రజాశక్తి-వెలిగండ్ల

జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాల మేరకు వెలిగండ్లలో ఈనెల 22న ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తాతపూడి సుకుమార్ బుధవారం తెలిపారు. స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. మండల పరిపరిధిలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేసి పరిష్కరించు కోవాలని ఎంపిడిఒ తెలిపారు.

సచివాలయ భవనం ప్రారంభం

పొదిలి : మండల పరిధిలోని కంభాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, విలేజ్ క్లీనిక్ భవనాలను ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శిరిమల్లె శ్రీనివాసులు, కంభం ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి, నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ డైరక్టర్ జూపల్లి ఏడుకొండలు, మాజీ ఎంపిపి నరసింహారావు, దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, నూర్జాహన్ బేగం, గుజ్జుల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- దర్శి

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లలకు జనసేన ఎన్‌ఆర్‌ఐ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గరికపాటి వెంకట్ మాట్లాడుతూ భవిష్యత్తులో జనసేన, టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 24న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, జనసేన పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

గాయపడిన అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మి

అదుపుతప్పి ఆటోబోల్తా

అంగన్‌వాడీలకు గాయాలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

రోడ్డు మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ అంగన్‌వాడీ కార్యకర్తకు తీవ్ర గాయాలయ్యాయి. మరి కొంతమంది స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని కంకణంపాడు సమీపంలో రోడ్డు మలుపు వద్ద బుధవారం చోటు చేసుకుంది. తమ సమస్యలు పరిష్క రించాలని కోరుతూ అంగన్‌వాడీలు వెలిగండ్లలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెలో పాల్గొనేందుకు హనుమంతునిపాడు మండలం దాసర్లపల్లి అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మి, మరి కొంత మంది అంగన్‌వాడీలు ఆటో వస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి రోడ్డు మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాకొట్టింది. దీంతో వరలక్ష్మి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని కనిగిరిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఉపాధి పనులపై బుధవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. డ్వామా పీడీ సినారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ 2022 నుంచి 2023 వరకూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రూ.8,61,19,571 విలువైన పనులు చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి పనుల్లో అవకతవలకు పాల్పడిన వారిపై చర్యలు తీసు కుంటామన్నారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో నిర్లక్ష్యం వహించిన వారి నుంచి పెనాల్టీతో పాటు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

రోడ్డు ప్రమాదాలపై యువత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జె.ధీరజ్ పేర్కొన్నారు. స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలు-నివారణ అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధీరజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవగాహన లోపమే నని తలెఇపారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెల్త్ వాచ్ కమిటీ కోఆర్డినేటర్ బ్రహ్మం, కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, ఎఒ రమణబాబు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు అందజేత

పుల్లలచెరువు : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డు, బ్రోచర్లు పుల్లలచెరువు-1 సచివాలయం వద్ద ఎంపిపి కందుల వెంకటయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మరియదాసు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య శ్రీ కార్డు పరిమితి రూ. ఐదు లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, మల్లాపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు, సర్పంచి బడిపాటి ఓబులు, ఇఒఆర్‌డి శరత్‌బాబు, పంచాయతీ కార్యదర్శి బాలునాయక్, కొర్లకుంట జానకిరఘు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఇఒ సుధాకరబాబు

విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సత్రంబడి పాఠశాల్లో వినికిడి లోపం కలిగిన ఐదుగురు విద్యార్థులకు, ముగ్గురు ఉపాధ్యాయులకు కలిపి 8సాంసగ్ ట్యాబులను ఎంఇఒ బూదాటి సుధాకరబాబు అందజేశారు. పాఠశాల హెచ్ఎం ఇట్లా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఇఒతోపాటు బొమ్మణంపాడు స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ చుండి వెంకట శ్రీనివాసమూర్తి మాట్లాడారు. గురకా యపాలెం జెడ్పి హై స్కూలు విద్యార్థినిలు షేక్ శుభాన్‌బీ, కోవూరి దుర్గ, పందిరి ప్రశాంత్‌కు ఒక్కొక్కటి రూ.37వేల విలువైన ట్యాబులు అందజేశారు. పాఠ్యాంశాలు సులభ తరంగా అర్థమయ్యే విధంగా ప్రత్యేక యాప్‌లను అందులో ఉంచారని తెలిపారు. ట్యాబ్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను అలవర్చుకునే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం డిజిటల్ విద్యను మరింత చేరువ చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ బలరాం

పేదల ఆరోగ్య భరోసాకే 'ఆరోగ్యశ్రీ'

ప్రజాశక్తి - చీరాల

పేదల ఆరోగ్య పరిస్థితులు, వైద్యఖర్చులను దృష్టిలో పెట్టుకుని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.25లక్షల వరకు పెంచారని ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్థానిక 7వ వార్డులో బుధవారం జరిగిన ఆరోగ్యశ్రీ నూతన కార్డుల పంపిణీ సభలో ఆయన మాట్లాడారు. వైద్య చరిత్రలో అతి పెద్ద మైలురాయిగా వైఎస్ఆర్ ఆర్యోగ శ్రీ నిలుస్తుందని అన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రధాన నగరాల్లో కార్పొరేట్ వైద్యం పొందేందుకు అనువుగా దేశంలో ఎక్కడా లేని విధంగా పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదని అన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య రీత్యా ఎటువంటి ఇబ్బంది పడకుండా ఏ హాస్పిటల్‌కు వెళ్లిన ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, యాతం మేరీబాబు, సునీల్, వైద్యసిబ్బంది సిహెచ్ శేషుబాబు, స్థానిక ప్రజలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

'గ్రేస్' ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆర్థిక సహాయం చేస్తున్న ఫౌండేషన్

కొల్లూరు మండలం చిలుమూరు లంక గ్రామానికి చెందిన మెరకనపల్లి ప్రసాద్ బుధవారం అనా రోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత క్రైతేపల్లి శాలెంరాజు తక్షణం స్పందించి నిరుపేద మృతిని కుటుంబానికి రూ.5వేలు మట్టి ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు తోడేటి ఆదాము, తోడేటి శ్యామ్, గుమ్మడి ఆనందరావు, కొండేటి శ్యామ్, పాస్టర్ క్రర రూబేను పాల్గొన్నారు.

చెవుల్లో పూలు పెట్టుకొని
అంగన్‌వాడీల నిరసన

సంతమాగులూరులో ఒంటికాలిపై నిరసన

మార్టూరులో అంగన్‌వాడీలు బిక్షాటన చేస్తూ నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల సమ్మె 9వ రోజుకు చేరింది. అంగన్వాడీ కార్యకర్తలు చెవుల్లో పూలు పెట్టకుని బుధవారం తమ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె విరమించాలంటే జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అన్న సిఎం మాట మీద నిలబడని పక్షంలో రానున్న రోజుల్లో అంగన్వాడీలు తమ సత్తా నిరూపిస్తారని అన్నారు. ప్రభుత్వం మొండిపట్టు పడితే అంతకంటే జగమొండిగా అంగన్వాడీలు సమ్మె నుంచి విరమించేది లేదన్నారు. అంగన్వాడీలకు హామీ ఇవ్వమని ఎవరు అడిగారని ప్రశ్నించారు. సమ్మెలో యూనియన్ అధ్యక్షురాలు శైలశ్రీ, హేమలత, గీత, సిఐటియు జిల్లా కోశాధికారి భోగిరెడ్డి తిరుమలరెడ్డి, శరత్, శామ్యూల్ పాల్గొన్నారు.

కొల్లూరు: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్నిరవధిక సమ్మె 9వ రోజు కూడా కొనసాగించారు. రోడ్లపై వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొనగల సుబ్బారావు, అంగన్వాడీ లీడర్స్ ఆదిలక్ష్మి, పద్మ, సౌభాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పంగులూరు: న్యాయమైన డిమాండ్ల సాధనకై 9రోజులుగా అంగన్‌వాడీలు ఆందోళన చేస్తున్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం వంటావార్పు చేశారు. భోజనం అక్కడే చేశారు. తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పాల కులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్వాడీలు 9వ రోజు సమ్మె సందర్భంగా శిబిరంలో చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జె రూఫ్సీ మాట్లాడుతూ ప్రభుత్వం రోడ్డున పడేసిన నేపథ్యంలో డబ్బులు లేవని, జీతాలు పెంచలేమని చెవుల్లో పూలు పెడుతున్నారని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి జ్యోతి, సునీత, నిర్మలజ్యోతి, వై మేరీమణి పాల్గొన్నారు.

కారంచేడు : అంగన్‌వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ 9వ రోజు స్వర్ణ గ్రామంలో ఆందోళన నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనకు స్వర్ణ టిడిపి మండల అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీహరి, తిరుమలశెట్టి ఆదినారాయణ, జనసేన నాయకులు చిరంజీవి, వెంకటేశ్వర్లు, గళ్ళ సురేష్, సాగిరి శ్రీనివాసరావు, సాంబయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు అనిత, శ్రీలక్ష్మి, రాధా, మేరీ, సిఐటియు నాయకులు పి కొండయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద వంటవార్పు చేపట్టారు. 9రోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, జి నాగరాజు, అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు రమాదేవి పాల్గొన్నారు.

అద్దంకి : అంగనవాడి కార్యకర్తల డిమాండ్ల సాధన కోసం గత 9రోజుల నుండి వివిధ రకాలుగా నిరసన తెలియజేస్తున్నారు. తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డు వెంట నిలబడి బిక్షాటన బుధవారం చేశారు. సిఐటియు అధ్యక్షురాలు జి శారద, సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డితోపాటు అంగన్వాడీ కార్యకర్తలు అనితాదేవి, ఆయాలు పాల్గొన్నారు.

నగరం : సమస్యలు పరిష్కరించకుండా మహిళలను రోడ్డున పడవేయటాన్ని నిరసిస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం బిక్షాటన చేసి నిరసన తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఎన్ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించినా డిమాండ్స్ అంగీకరించేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, రజిని, నళిని పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్వాడీ కార్యకర్తల సమ్మె 9వ రోజు కొనసాగించారు. తహశీల్దారు కార్యాలయం నుండి జోలిపట్టి ప్రధాన రహదారుల్లో బిక్షాటన చేశారు. ఒక్క రూపాయి దానం చేసి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్స్ బి సరళ, లక్ష్మీకుమారి, దేవమణి, లక్ష్మి, రేవతి, లావణ్య, దేవమ్మ, సంపూర్ణ, సిద్ధమ్మ, భూలక్ష్మి, సూర్యలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

పర్చూరు : అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె స్థానిక తహశీల్దారు వద్ద 9వ రోజుకు చేరారు. సమ్మెకు టిడిపి అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కాంగ్రెస్ కార్యదర్శి తోట శివనాగేశ్వరరావు, హమాలీల సంఘం నాయకులు చింతగుంట శ్రీనివాసరావు, నల్లమడ సంఘం రైతు నాయకులు నరిశెట్టి ఆచార్యులు మద్దతు తెలిపారు. సిఐటియు కె శ్రీనివాసరావు, ఎం డేవిడ్ పాల్గొన్నారు.

మేదరమెట్ల : తొమ్మిది రోజుల నుండి కొరిసపాడు మండల కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు ప్రకటించారు. బిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో కనిపించారు.

చెరుకుపల్లి : అంగన్‌వాడీ కార్యకర్తలు 9వ రోజు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. షాపులు వెంబడి బిక్షాటన చేశారు. యూనియన్ నాయకురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తామని పేర్కొన్నారు.

యద్దనపూడి : అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం బిక్షాటన చేసి నిరసన తెలిపారు. అనంతరం ప్రధాన కూడలిలో మానవ హారం ఏర్పాటు చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.

నిజాంపట్నం : అంగన్వాడిల 9వ రోజు సమ్మెలో బాగంగా సమ్మె శిబిరం వద్ద వంట, వార్పు వండి, శిబిరం వద్దనే భోజనం చేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వం రోడ్డున పడేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో సమ్మె శిబిరాల వద్దనే వంటచేసి తమ నిరసన తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు ఎన్ శివశంకర్, ఉష, రాజేశ్వరి, ధనలక్ష్మి, నాగదేవత పాల్గొన్నారు.

సంతమాగులూరు : అంగన్వాడీల సమ్మె బుధవారంకు 9వ రోజుకు చేరుకుంది. ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఒంటికాలు మీద నిలబడి దండం పెడుతూ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

చీరాల : అంగన్వాడి కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం తహశీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె, దీక్షలు బుధవారంకు 9వ రోజుకు చేరాయి. వంట వార్పుతో నిరసన తెలిపారు. ఈ నెల 27నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారని, అప్పుడు ఎవరు వీధులు ఊడుస్తారని సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు ప్రశ్నించారు. సమ్మెకు ప్రజా వేదిక అధ్యక్షులు గుమ్మడి యేసు రత్నం, కెవిపిఎస్ కార్యదర్శి ఎల్ జయరాజు మద్దతు ప్రకటించారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి రెళఎలిజిబెత్, పి ప్రమీల, జి సుజీవన, ఎ బ్యూల, సులోచన, శిరీష, అనిత, జ్యోతి పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు శాంతియుతంగా పోరాడుతుంటే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ధ్వజమెత్తారు. పరిష్కరించేవరకు సమ్మె చేస్తామని అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు. యూనియన్ సెక్టార్ అధ్యక్షురాలు తాళ్లూరి రాణి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం నుండి స్టేట్ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించి బిక్షాటన చేశారు.

మేదరమెట్లలో అంగన్‌వాడీలకు గొట్టిపాటి సంఘీబావం

పర్చూరులో అంగన్‌వాడీల నిరసన ధర్నా

నగరంలో బిక్షాటన చేస్తు నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ

తాళాలు పగలగొడతారా?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్‌వాడీ తాళాలు పగలగొడుతున్న సిబ్బంది

అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం సరైంది కాదని సిఐటియు నాయకులు జి సుధాకర్ అన్నారు. నిరసన శిబిరం వద్దనే భోజనాలు చేసుకుని నిరసన కొనసాగి స్తున్నారు.

విలవరంలో బలవంతంగా తెలిసిన కేంద్రాలు

వివిధ గ్రామాల్లో అధికారులు బలవంతంగా తాళాలు పగలగొట్టి అంగన్వాడి కేంద్రాలను తెరిపించారు. కొన్ని కేంద్రాల్లో ప్రభుత్వం నుండి పౌష్టికాహారం అందటంలో జాప్యం జరిగిన దృష్ట్యా కేంద్రాల్లో ఏమీ లేకపోవడంతో చిన్నారులకు ఎలాంటి సరుకులు ఇవ్వలేక అధికారులు కేంద్రాలకే పరిమితం అయ్యారు. ఆయా కేంద్రాల్లో కార్యదర్శి శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ భువన, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వీఆర్ఓ గ్రాసమ్మ ఉన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - చీరాల

పార్కులో పనులు పరిశీలిస్తున్న బలరాం

పట్టణంలోని 31వ వార్డు, ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్ వెనుక, మునిసిపల్ ఆఫీస్ వెనుక పార్కుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, కౌన్సిలర్ సల్లూరి అనిల్, గొట్టిపాటి ఎబినేజరు, పొత్తూరి సుబ్బయ్య, వాసిమల్ల రత్నం, భూషణం, మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీనివాసరావు, చిన్ని లీలాధర్, మున్సిపల్ డిఇ ఐసయ్య, ఎఇ కట్టా రవి పాల్గొన్నారు.

భిక్షాటన చేసి అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఎల్ఐసి కార్యాలయం నుంచి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకూ అంగన్‌వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. నిరవధిక సమ్మె కార్యక్రమానికి యూనియన్ నాయకులు ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ ఒంగోలు బ్రాంచి కార్యదర్శి పారా శ్రీనివాసరావు సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ న్యాయమని డిమాండ్లు పరిష్కరించాలన్నారు. సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకుండా వారి కుటుంబాలను ప్రభుత్వం రోడ్ల పాలు చేసిందన్నారు. చాలీ చాలనీ వేతనాలతో కుటుంబ జీవనాన్ని కొన సాగిస్తున్నారన్నారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి. రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ పోరాటానికి తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కిషోర్, ఫణీంద్ర, రాజేంద్రప్రసాద్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కెవి. సుబ్బమ్మ, హేమిమా,జ్యోతి, కె.శ్రీదేవి, సంధ్యారాణి, నిర్మల, పద్మ, శేషమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కనిగిరిలో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

దర్శిలో మాట్లాడుతున్న యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి

మార్కాపురం : అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయలు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీల ఆందోళనకు కంకణాల ఆంజనేయలు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా బాల నాగయ్య పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీలు పట్టణంలో బిక్షాటన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

పెద్దదోర్నాల : సమ్మెలో భాగంగా అంగర్‌వాడీలు భిక్షాటన చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం.రఫీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు. .

కొండపి : అంగన్‌వాడీల పట్ల రాష్ట్రం ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని సిఐటియు జిల్లా నాయకుడు జివి. కొండారెడ్డి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా తహాశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంరతం అంగన్‌వాడీ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి.మస్తాన్, సిఐటియు నాయకులు జి.వందనం, వై.రూబెన్, కొండపి ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా అంగన్‌వాడీ కేంద్రాలను ఇతరులకు అప్పగించడం దుర్మార్గమన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, మనోరంజిత, రజిని, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

వెలిగండ్ల : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమ్మె బుధవారమూ కొనసాగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ సమ్మెలో పాల్గొనేందుకు వస్తూ ఆటో బోల్తా కొట్టిన ఘటన హనుమంతునిపాడు మండలం దాసలపల్లి అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మి, హెల్పరు గాయపడటం తనను తీవ్ర మనస్తాపానికి గురిచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.రఫియా, సుధారాణి, రెడ్డెమ్మ, తిరుపతమ్మ, గొర్రె మచ్చు సలోమి, నాగేంద్రమ్మ, ఆదిలక్షమ్మ, మల్లేశ్వరి, అనురాధ పాల్గొన్నారు.

టంగుటూరు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి. కొండారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శులు బంకా సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజినీ, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

దర్శి : అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర మాజీ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ఉద్యోగ, కార్మికులు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాబోవు ఎన్నికల్లో గుణపాఠం చెప్తారని అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు జనసేన ఎన్ఆర్ఐ నాయకుడు గరిగపాటి వెంకట్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అచ్చమాంబ, అజిత, సందు వెంకటేశ్వరావు, తాండవ రంగారావు, ఆది నారాయణ, అంజిబాబు, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, రత్నకుమారి, ప్రశాంతి, వెంకట రమణలు పాల్గొన్నారు.

ఒంగోలులో మాట్లాడుతున్న నాయకులు

మార్కాపురంలో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

టంగుటూరులో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- గిద్దలూరు

ప్రజాశక్తి 2024వ సంవత్సర క్యాలండర్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాస్తవాలను ప్రజలకు తెలిపే ప్రత్రిక ప్రజాశక్తి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి గిద్దలూరు డివిజన్ ఇన్‌ఛార్జి పూర్ణ చంద్రరావు, గిద్దలూరు విలేకరి మద్దిరాల గిరి, బేస్తవారిపేట విలేకరి నారాయణ రెడ్డి, వైసిపి నాయకుడు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సురేష్ కొండపి రాక

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టాణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం కొండపికి రానున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండపిలోని శ్రీ సీతారామ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో మంత్రి సురేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కొండపి నియోజకవర్గ నాయకులు, జెసిఎస్ గ్రామ కన్వీనర్లు, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -కనిగిరి

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పిసిపల్లి ఎంఇఒ రాచగుండ్ల శ్రీనివాసాచారి తెలిపారు. మండల పరిధిలోని పాతపాడు జడ్‌పిఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీనివాసాచారి భార్య భవాని జ్ఞాపకార్థం బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో పనిచేసిన సమయంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు, దాతల సహకారంతో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి ఎంఇఒ సంజీవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఉపాధ్యాయులు సాబీర్, మోహన్ రెడ్డి,జయ రావు, శ్రీహరి, ప్రసన్నాంజనేయులు, శాంతమ్మ, బుల్లంకమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలోని ఫ్రెరర్ ఆడి టోరియంలో మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, గణితంపై 82 ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ నాయక్, సర్పంచి చిత్తూరి హారిక, ఎంపిపి గుమ్మా పద్మజ, నాయకుడు రమణారెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, చంద్రమౌళి, నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి-వెలిగండ్ల

గుడిపాటిపల్లి అభివృద్ధి సేవాసంస్థ చైర్మన్, కడప జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ పగడాల వెంకటేశ్వరరెడ్డి తన సతీమణి పగడాల శోభ జ్ఞాపకార్ధం వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాసరామనుజన్ జన్మదిన సందర్భంగా కనిగిరి తాలూకా స్థాయిలో ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 42 హైస్కూళ్ల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. పాఠశాలకు రూ.70వేల సౌండ్ సిస్టం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకిలో గెలుస్తాం: వైవి

సభలో మాట్లాడుతున్న వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - అద్దంకి

రాబోయే ఎన్నికలలో వైసిపి విజయం సాధించి తిరిగి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మళ్లీ ఏర్పడుతుం దని, 175కు 175అసెంబ్లీ స్థానాల్లో ప్రజలు వైసిపిని గెలిపించుకుంటారని టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. వైసిపి నూతన ఇన్‌ఛార్జి హనుమరెడ్డి అధ్యక్షతన స్థానిక కూకట్ల కన్వెన్షన్‌లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలతో పాటు నియోజకవర్గ వైసిపి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 1.85కోట్ల కుటుంబాల్లో 1.10కోట్ల కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి లబ్ధి చేకూర్చారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రజలకు ఇంత స్థాయిలో లబ్ధి చేకూర్చలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25లక్షల వరకు లబ్ధి చేకూరేలా పేదలకు వెన్నుదన్నుగా పథకాన్ని రూపొందిం చారని అన్నారు. అందుకే 175కు 175 గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అందులో భాగంగా అద్దంకిలో కూడా కచ్చితంగా గెలుస్తామని భరోసా ఇచ్చారు. రాజశేఖరరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి సహకారంతో రెండు సార్లు అద్దంకి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పార్టీకి నమ్మకద్రోహం చేసి వెన్నుపోటు పొడిచారని పరోక్షంగా గొట్టిపాటి రవికుమార్‌ను విమర్శించారు. వైసిపి ఆవిర్భా వం నుండి హనుమరెడ్డి పార్టీతో నడిచారని అన్నారు. లను సమన్వయం చేసుకుం టూ కృష్ణ చైతన్యను కలుపు కొని పోవాలని హనిమిరెడ్డికి సూచించారు. జగన్మోహన్ రెడ్డి, తాను చైతన్యతో మాట్లాడామని అన్నారు. ఆయనకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించామని, అవసరమైతే మరోసారి మాట్లాడుతామని చెప్పుకొచ్చారు. వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని అద్దంకి నియోజక వర్గం కార్యకర్తలు, ప్రజల మద్దతుతో ఓడించి అసెంబ్లీలో అడుగెడతానని, అద్దంకి సీటును జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తానని అన్నారు. వైవి సుబ్బారెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. కార్యక్రమంలో పరిశీల కులు మారం వెంకారెడ్డి, వైవి భద్రారెడ్డి, కాకాని రాధాకృష్ణ మూర్తి, బివి కృష్ణారెడ్డి, మేడకం గోపాలరెడ్డి, కోట శ్రీ వాసకుమార్, రావినూతల వెంకటసుబ్బయ్య, చింతా రామారావు, బొల్లెని రామకృష్ణ, పూనూరు నరేంద్ర, చిన్న పల్లి శ్రీనివాసాచారి, అద్దంకి, బల్లికురవ ఎంపిపీలు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు పాల్గొన్నారు. వృత్తి, వ్యాపారాలను వదిలి పార్టీ కోసం పని చేశారని అన్నారు. అలాంటి వ్యక్తి అద్దంకిలో పోటీ చేయడానికి జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహిం చారని, ప్రజలంతా వెన్ను దన్నుగా ఉండి గెలిపించి వైసిపి జెండా ఎగురవేయాలని అన్నారు. కార్యకర్తలు, నాయకు

వినతిపత్రం అందజేస్తున్న రైతు నాయకులు వినోద్‌బాబు

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - పంగులూరు

ఇటీవల తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు డిమాండ్ చేశారు. పంగులూరు1, చందలూరు సచివాలయాల్లో అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తుఫాన్ కారణంగా రైతులు కోలుకోలేని విధంగా పంటలు నష్టపోయారని అన్నారు. రైతులు ఈ ఇబ్బంది నుంచి బయటపడి మరల వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారాలు ఇవ్వాలని కోరారు. శనగ పంటకు ఎకరాకు రూ.20వేలు, మిర్చి పంటకు రూ.50వేలు, పొగాకు రూ.25వేలు, మినుముకు రూ.20వేలు, మాగానికి రూ.30వేలు, పత్తికి రూ.30వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు కూడా ఈక్రాప్ చేసి నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. సాగు చేసిన కౌలు రైతులకు ఈక్రాప్ చేయకుండా, భూ యజమానులకు అధికారులు ఈక్రాప్ చేస్తున్నారని అన్నారు. కౌలు రైతుల పేరుతో ఈ క్రాప్ చేయమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం ఆ పని చేయటం లేదని అన్నారు. దీని వలన కౌలు రైతులు నష్టపరిహారం అందుకో లేక పోతున్నారని అన్నారు. తక్షణమే కౌలు సాగు చేసిన వారిని గుర్తించి వారి పేరుతో ఈక్రాప్ చేసి నష్టపరిహారం అదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు నాయకులు పెంట్యాల హరిబాబు, పెంట్యాల రవీంద్రబాబు, చిలుకూరి సుబ్బారావు, నాయపాము రోశయ్య, రాజు, వడ్డవల్లి కోటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న వనమా రామకృష్ణారావు

షటిల్ క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని పాలిటెక్నిక్ విద్యార్థుల కబాడి, షటిల్ బాడ్మింటన్ జట్లు జిల్లా స్థాయి పోటీల్లో విన్నర్స్‌గా గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో ఇటీవల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్ నిర్వహించారు. ప్రకాశం జిల్లా స్థాయి కబాడి పోటీల్లో 8జట్లుతో పోటీపడి తమ విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. కబాడి జట్టులో జె రాఘవేంద్ర, పి ఖాజా మొహిద్దీన్, ఎన్ మధుసాయి, ఎం గణేష్, ఎస్ జాన్‌రాజు, కె సాయికృష్ణరాజు, ఎస్ శ్రీకరప్రసాద్, జి వెంకటశివతేజ, పి శ్రావణ్ కుమార్, ఎస్ వెంకటగౌతం ఎన్నట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. షటిల్ బాట్మెంటిన్ పోటీల్లో 9జట్లుతో పోటీపడి తమ జట్టు సింగిల్స్, డబల్స్ ఫైనల్స్‌లో విన్నర్స్‌గా గెలుపొందినట్లు తెలిపారు. షటిల్ బాట్మెంటిన్ జట్టు డబల్స్ లో కె రిషికుమార్, ఎం సూర్యకిరణచ సింగిల్స్ జట్టులో కె రిషికుమార్ పాల్గొన్నట్లు తెలిపారు. 100మీటర్ల పరుగు పందెంలో పి ఖాజా మొహిద్దీన్ రన్నర్‌గా గెలుపొందారని తెలిపారు. విన్నర్స్‌గా నిలిచిన జట్లు 2024 జనవరి 4, 5, 6తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాలిటెక్నిక్ కళాశాల డిప్యూటి డైరక్టర్ కె విజయ భాస్కరరెడ్డి తెలిపారు. అభినందన సభలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణ మూర్తి, హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కౌశల్ సైన్స్ పోటీలు

బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికి తీసేందుకు విజ్ఞాన భారతి, భారతీయ విజ్ఞాన్ మండలి చేస్తున్న కృషి ప్రశంసనీయమని డిఇఒ పివిజె రామారావు అన్నారు. కొత్తపేట జెడిపి ఉన్నత పాఠశాల్లో జిల్లా స్థాయి కౌశల్ సైన్స్ పోటీలు బుధవారం ఉత్సాహంగా జరిగా యి. జిల్లా స్థాయి క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని అన్నారు. కౌశల్ అన్వేషణ, ప్రతిభా పోటీల ద్వారా విద్యార్థుల్లో పరిశీలన, పరిశోధనా సామ ర్థ్యం పెంపొందుతాయని అన్నారు. క్విజ్‌లో 108మంది, పోస్టర్ ప్రజెంటేషన్‌లో 62మంది విద్యార్థులు, 52మంది ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు కౌశల్ జిల్లా సమన్వయకర్త పవని భానుచంద్రమూర్తి తెలిపారు. క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ విభాగా ల్లో ప్రతిభ కనబరచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యా ర్థులకు నగదు పురస్కా రాన్ని, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అంద జేశారు. డిసెంబరు 30న విజయ వాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీ ల్లో మొదటి, రెండు స్థానాల విజేతలు పాల్గొంటారని అన్నారు. విజయవాడ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రాంగణంలో డిసెంబర్ 30న రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. డిఈఒతో పాటు డివైఈఒ ఆర్ శ్రీనివాసరావు, అవ్వారు శ్రీనివాసరావు, హెచ్‌ఎం గుమ్మా శ్రీనివాసరావు, సైన్స్ అధికారి సాదిక్ మహమ్మద్, కో ఆర్డినేటర్ ఎ శ్రీనివా రావు, గీతా అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, పేరకం శ్రీమన్నారాయణ, మీర్జాన్, పెనుగొండ పూర్ణచంద్రరావు, యన్నం యల్లమందేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె..పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - పంగులూరు

గత తొమ్మిది రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తూ ఆందోళన పదంలో ఉన్నారు. అంగన్వాడీ పాఠశాలలన్నీ మూత బడ్డాయి. 9రోజులుగా పిల్లలు ఇళ్ల దగ్గరే ఉన్నారు. ప్రతిరోజు ప్రీ స్కూల్ విద్యార్థులు, గర్భవతులు, బాలింతల కు, పుష్టికరమైన ఆహారం అందిస్తూ, విద్యార్థులకు అక్షర జ్ఞానం నేర్పిస్తున్న అంగన్వాడీలు తమ భవితవ్యం కోసం ఆందోళన చేపట్టారు. పిల్లలు ఇళ్ల దగ్గర ఉండటం తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తుంది. గత తొమ్మిది రోజులుగా పిల్లలు ఇంటి దగ్గరే ఉండటంతో పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నట్లు తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీలు న్యాయంగా అడిగే వాటిని కూడా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి, త్వరగా సెంటర్లు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

త్వరగా స్కూల్ తెరవాలి

షేక్ మస్తాన్‌బి, విద్యార్థి నానమ్మ

నా మనవడు సిరాజ్ అహ్మద్‌ను రోజు నేనే అంగన్ వాడీ స్కూల్‌కు తీసుకువెళ్తాను. 9రోజులుగా స్కూలు లేకపోవ డంతో నేర్చుకున్న అక్షరాలు మర్చిపోతున్నాడు. స్కూలు తెరిచే విధంగా అధికారులు చేయాలి.

పిల్ల అల్లరి ఎక్కువైంది

గద్దల శ్రావణి, విద్యార్థి తల్లి

నా ఇద్దరు పిల్లలు రిషికుమార్, సాత్విక రెండేళ్ల నుండి అంగన్వాడీ పాఠశాలకు వెళుతున్నారు. చక్కగా చదువు కుం టున్నారు. పాఠశాల లేక పోవ డంతో ఇంటిదగ్గర అల్లరి ఎక్కువైంది. క్రమశిక్షణ కూడా తగ్గిపోతుంది. త్వరగా అంగన్వాడీ స్కూలు జరిగేటట్లు అధికారులు చేయాలి.

పిల్లల కోసం పనికి వెళ్లడంలేదు.

పఠాన్ గౌస్య ప్రీ స్కూల్ విద్యార్థి తల్లి

మా పాప జాస్మిన్. రెండేళ్ల నుండి అంగన్వాడీ పాఠశాలకు వెళుతుంది. నేను ఉదయం 8గంటలకల్లా పాపను పాఠశాలకు పంపి పొలం పనులకు వెళ్తాను. ఇప్పుడు పాఠశాల మూసి వేయటంతో పాఠశాలకు వెళ్లటం లేదు. నేను పొలం పనులకు వెళ్లే అవకాశం లేదు. నా కుటుంబ ఆదాయం తగ్గిపోతుంది. ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి వెంటనే పాఠశాల తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఆరోగ్యశ్రీ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి లలితకుమారి

'ఆరోగ్యశ్రీ' పెంపుదల హర్షణీయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నిరుపేదలపట్ల ఆసక్తితో సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుండి 25 లక్షలకు పెంపుదల చేయటం హర్ష నియమని ఎంపిపి డివి లలిత కుమారి అన్నారు. పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ బోచర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధారా రవికిరణమ్మ, జడ్పిటిసి ఉదయ భాస్కరి, ఉపసర్పంచ్ బూర్లే రాంప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ పద్మజ, ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్, కార్యదర్శి కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపిపి లలిత కుమారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్య కార్మికులకు అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయభాస్కరి, ఎంపిడిఒ గుమ్మ చంద్రశేఖర్, ఈఒపిఆర్డి ఊహారాణి ఉన్నారు.

జగన్ జన్మదిన వేడుకల్లో హనిమిరెడ్డి

ప్రజాశక్తి అద్దంకి

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదినం సందర్భంగా వైసిపి ఇంఛార్జి పి హనిమిరెడ్డి స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు కేక్ కటింగ్, రక్తదాన, అన్న దానం కార్యక్రమాల్లో పాల్గొంటారని కార్యాలయ వర్గాలు తెలిపారు. 10గంటలకు ప్రభుత్వ వైద్యశాల్లో పండ్ల పంపిణీ చేస్తారని తెలిపారు. జూనియర్ కళాశాల నందు వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తారని తెలిపారు. వివిధ స్థాయిల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేడు ఎంపీ మోపిదేవి పర్యటన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు నేడు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని వైసిపి నాయకులు తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సిఎం వైఎస్ జగన్ 51వ జన్మదిన వేడుకలు, డాక్టర్ ఈవూరి సుబ్బారావు మెమోరియల్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం, అన్నదానం, గుల్లపల్లి జెడిపి ఉన్నత పాఠశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం, విద్యార్థులకు లాప్ టాప్‌ల పంపిణీ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ పాల్గొంటారని తెలిపారు.

కంపచెట్లతో ఇక్కట్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక పిఎసిఎస్ చెందిన అద్దేపల్లిలోని పురాతన గోడౌన్‌ను గత కొన్ని నెలల క్రితం స్థానిక అధికార పార్టీ నాయకులు ఆక్రమించేందుకు ప్రయత్నించారు. శిథిలావస్థకు చెందిన గోడౌన్‌లో ఉన్న ఇనుము, ఇనుప రేకులు, తదితర వస్తువులను అక్రమంగా అమ్ముకున్నారు. ఈ స్థలాన్ని ఆక్రమించి మదర్సా నిర్మాణం చేపట్టలనే దృక్పథంతో పనులు ప్రారంభించారు. కానీ స్థలం సొసైటీకి సంబంధించినది కావడంతో ఎన్ని ప్రయత్నాలు చేసినా ముందుకు సాగలేదు. దీంతో స్థలం నిరుపయోగంగా మారింది. సంబంధిత సొసైటి అధికారులు దీనిపై ఎలాంటి దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ స్థలం అన్యాక్రాంతం అవుతున్న దృష్ట్యా కొందరు స్థానికులు కోర్టును ఆశ్రయించిన సంఘటనలు ఉన్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా స్థలం తమదేనంటూ స్థానిక నాయకులు, అధికారులను నమ్మబలికిన ఆక్రమణదారులు తమ పలుకుబడితో ఎన్నో ప్రయత్నాలు చేశారు. దానికి సంబంధించి ఆధారాలు లేకుండా ఎలాంటి చర్యలు చేపట్టలేమని ప్రజాప్రతినిధులు, అధికారులు చెప్పడంతో చేసేదేమీలేక వదిలేసినట్లు తెలిసింది. 70ఏళ్ల క్రితం రేపల్లె ఎంపిసి ఆధ్వర్యంలో నిర్మించిన సొసైటీ గోడౌన్ ప్రభుత్వానికి చెందినదేనని సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చి ఎవరైనా ఆక్రమిస్తే చట్టపకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో ఆ స్థలంలో ఎలాంటి పనులు చేపట్టకుండా నిలిచిపోయింది. ప్రస్తుతం పిచ్చి చెట్టు పెరిగి పాములు, విష పురుగులకు నిలయమైందని, అధికారులు చర్యలు తీసుకుని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మిర్చిపంట పీకేస్తున్న రైతులు

మిరప పంట పీకి కుప్పలేస్తున్న మిర్చి రైతులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

వర్షాలు కురిసిన తరువాత వివిధ రకాల కూరగాయల ధరలకు రెక్కలు వస్తే పచ్చి మిరపకాయల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఏడాది ముదురు మిరప తోటలో అడుగు కాపు బాగా కాశాయి. తుఫాను వర్షానికి బాగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న తోటల్లో పచ్చిమిరపకాయలు కోసి మార్కెట్‌కు తరలించి కొద్దో, గొప్ప సొమ్ము చేసుకుందామని అనుకున్న రైతులకు నిరాఆశ ఎందుకైంది. కోసినా కోతకూలి, తరలించిన బాడుగ కూడా పూర్తిగా దండగ అవుతుంది. పైసా కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు. మిరప కాయలు మార్కెట్‌కు రైతులు తరలించడంతో ఆ కాయలు పనికిరావని వ్యాపారులు కొనుగోలుకు చేయడంలేదు. చేసేది ఏమీ లేక రైతులు అక్కడే పారబోసి వస్తున్నారు. కాయలు కొన్నే వారు లేకపోవడంతో నారుతో సహా చెట్లను పీకి ట్రాక్టర్లకు వేసి బయట పడేస్తున్నారు. పీకేందుకు కూడా ఎకరాకు ముఠాకూలీ రూ.2500 నుంచి రూ.3వేలు అవుతుందని రైతులు తెలిపారు. ముదురు తోటల్లో వర్షానికి ముందే పక్వానికి వచ్చి పండిన ముందు మిర్చి రైతు పరిస్థితి మరోలా ఉంది. చిన్న పచ్చిమిర్చితోపాటు పండిన మిరపకాయలు కూడా కోసి ఆరబోస్తే రంగు మారి ఎలా ఉంటాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. తాలు కాయలుగా మారితే వ్యాపారులు కొంటారో లేదో అని ఆందోళనతో ఉన్నారు. ఆరబోస్తే ఎలా ఉంటాయో అర్థం కావడంలేదు. పంట పీకేసి మళ్లా సాగు చేయాలంటే పెట్టుబడికి ఏలా చేయాలో పాలుపోవడంలేదు. ఇంకొల్లు, కారంచేడు మండలాల్లో ఇలా పంట పీకేస్తుంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

పచ్చి మిర్చి కూడా అడగడంలేదు

వెంకట సుబ్బయ్య, మిర్చి రైతు, స్వర్ణ గ్రామం.

నేను స్వర్ణ గ్రామంలో 10ఎకరాలు ఎకరం రూ.35 వేలకు తీసుకొని మిరప సాగు చేశాను. కౌలు కాకుండా ఎకరాకు రూ.80వేలుపైగా పెట్టుబడి పెట్టాను. అడుగుకాపు పచ్చిమిర్చి బాగా ఉండగా పచ్చిమిర్చితో పాటు పండు మిరప కూడా మంచి కాపు కాసింది. అంతా వృధానే పీకి కుప్పలు వేస్తున్నాం. రాలిన పచ్చిమిర్చి అయినా పండిన పండుమిర్చి అయినా అంతా నేలపాలే. పైసా వచ్చే పరిస్థితి లేదు. అధికారులు ఇంత వరకు పొలం వద్దకు వచ్చి పంట నమోదు చేయలేదు. సొంత భూమి రైతులే పేర్లు రాయిస్తున్నామని ఊళ్లో కూర్చొని చెబుతున్నారు. కౌలు రైతులకు ఈ క్రాప్ చేయలేదు. పరిహారం వచ్చిన కౌలు రైతులకు ఇస్తారో లేదో తెలియని పరిస్థితి.

మొత్తం పీకేశాను

మాగులూరి అంజిబాబు, ఇంకొల్లు. కౌలు రైతు.

నేను ఏడెకరాల కౌలుకు తీసుకొని కొంత పొగాకు, కొంత మిరప వేశాను. మిరప బాగా దెబ్బతింది. మొత్తం పీకి వేసాం. పొగాకు దెబ్బొచ్చింది. కౌలు రైతునైన నా పేరు మీద ఈ క్రాప్ నమోదు చేయలేదు. పంట నష్టం నేటి వరకు వచ్చి నమోదు చేయలేదు.

ఈ క్రాప్ నమోదు చేయలేదు

రావి శివయ్య, కౌలు రైతు.

నేను ఎకరా పాతిక వేల చొప్పున కౌలు కట్టి పొలం సాగు చేస్తున్న. ఐదు ఎకరాల్లో వేసిన సీడ్ మిరప పూర్తిగా పీకేశాం. కాసిన పచ్చి కాయలు కూడా కొనే వారు లేరు. రూ.6లక్షలపైగా నష్టం. మిరప తోటలను ఇప్పటికీ ఈ క్రాప్ చేసుకోలేదు. నష్టం రాసుకోలేదు.

దోమల నివారణ మందుపై వివరిస్తున్న ఎడి వీరరాజు

దోమల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ ప్రాంతాల్లో దోమ కాటు నుండి ప్రజలను కాపాడేందుకు దోమల నిర్మూలన పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని గుంటూరు జోనల్ మలేరియా కీటక విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ జి వీర్రాజు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. మలేరియా అధికారి వై రాజ్ కుమార్, ఆరోగ్య సిబ్బందితో కలిసి మండలంలోని నందిరాజుతోటలో గృహాలను సందర్శించారు. జ్వర పీడితులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలు సేకరించి రోగ నిర్ధారణ పరీక్షల ద్వారా వచ్చే రిపోర్టుల ఆధారంగా అవసరమైన వైద్య సేవలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఎండి షకీల్, హెల్త్ సూపర్వైజర్ జూగుంట రాంబాబు పాల్గొన్నారు.

పొగతోటలో నష్టాన్ని పరిశీలిస్తున్న ఎఒ మోహనరావు

రైతులను ఆదుకుంటాం

ప్రజాశక్తి - పర్చూరు

ఈ నెల 26లోపు పంటనష్టం వివరాలను పూర్తి చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎడిఎ ఎస్ మోహనరావు తెలిపారు. మండలంలోని బొడావాడ, అడుసుమిల్లి, రమణాయపాలెం ఆర్‌బికెలను బుధవారం సందర్శించి పంటనష్టం వివరాలను పరశీలించారు. దెబ్బతిన్న పంటలను చూసి నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఆర్‌బికె సిబ్బంది, బిఎఎల వారి గ్రామాల పరిధిలోని రైతుల వివరాలను సేకరించారు. విఆర్‌ఓ, ఎంఎఓ, తహశీల్దారుల సంతకాలతో ఈ నెల 26లోపు కలెక్టర్‌కు పంపుతామని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్ట పరిహారం ఇస్తారని తెలిపారు. 22లోపు ఆర్‌బికెల్లో సోషల్ ఆడిట్ కోరకు రైతుల జాబితా ప్రదర్శనకు ఉంచుతామని అన్నారు. శనగ పంట వేసుకుని నష్టపోయిన రైతులు తిరిగి శనగ పంట సాగు చేస్తామంటే 80శాతం సబ్సిడీపై జెజి11, కాగ్2 విత్తనాలు ఇస్తామని తెలిపారు.

భూమి హక్కు యాక్ట్ వెంటనే రద్దు చేయాలి

న్యాయవాదుల నిరసన ర్యాలీ

న్యావాదుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి -రేపల్లె

స్థానిక తాలూకా సెంటర్లో ఏపి టైటిలింగ్ యాక్ట్ 27/2022ని వెంటనే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేసన వెంకట గోపాలరావు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టమైన 27/22యాక్టు వల్ల ప్రజలు తమ ఆస్తులపై హక్కును కోల్పోతారని అన్నారు. న్యాయస్థానాల మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. తద్వారా న్యాయవాదులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. రాజకీయంగా ప్రభావితం అయ్యే ప్రమాదం ఉన్న రెవెన్యూ ట్రిబ్యునల్ పరిధిలోకి భూమి హక్కు చట్టాన్ని తీసుకెళితే వాస్తవ హక్కుదారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. భూమి వివాదాలు రెవెన్యూలో జరిగే పొరపాట్ల వల్లనే ఎక్కువగా వస్తుంటాయని అన్నారు. అలాంటి రెవెన్యూ ట్రిబ్యునల్ పరిధిలోకి భూమి వివాదాలు పరిష్కరించే హక్కులు కల్పిస్తే పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఇటువంటి ప్రజా, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ప్రభుత్వం వెంటనే పునసమీక్ష చేసి, తక్షణమే రద్దు చేయాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమైక్య ఉధ్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆందోళనలు ఉదృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు దారం సాంబశివరావు, ఒడుగు రాంబాబు, మేకా పూర్ణచంద్రరావు, ఆళ్ళ సూరిబాబు, నాగంజనేయులు, బ్రహ్మం, పవన్ కుమార్, కొలుసు రామారావు, నాగరాజు, శ్రీవాణి పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి - పంగులూరు

స్వాతంత్రం వచ్చి 70ఏళ్ళు దాటినా వడ్డెరల జీవితాల్లో వెలుగులు లేవని, నిరక్షరాస్యులు గానే బతుకుతున్నారని వడ్డెర సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు గజేంద్ర అన్నారు. వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలనే ప్రధాన లక్ష్యంగా గత నెల 22న అలిపిరి నుండి బయలుదేరిన మహా పాదయాత్ర మంగళవారం మండలంలోని ముప్పవరం చేరింది. ఇప్పటికి 700కిలోమీటర్లు పాదయాత్ర చేసిన బృందానికి వడ్డెర సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. వడ్డెర కులంలో చైతన్యం లేనందువలన ఎస్టీ రిజర్వేషన్ సాధించలేక పోయామని అన్నారు. నేటికి దేశవ్యాప్తంగా 13రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీలుగాను, నాలుగు రాష్ట్రాల్లో ఎస్టీలు గాను, ఒక రాష్ట్రంలో విజేఎన్టి అనే రిజర్వేషన్లు కొనసాగుతున్నమని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే బీసీ జాబితాలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో సత్యపాల్ కమిటీని నియమించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా సత్యపాల్ కమిటీని పునరుద్ధరించి కేంద్రానికి పంపిస్తే రిజర్వేషన్ అనేది సాధ్యమేనని అన్నారు. పాదయాత్రకు కొండమూరు గ్రామ వడ్డెర సేవా సంఘం అధ్యక్షుడు గుంజి వెంకట్రావు, వల్లేపు బాల అంకమరావు, వల్లేపు యశోద స్వాగతం పలికారు.

వడ్డెర సంఘం తన్నీరు గజేంద్ర పాదయాత్ర

నేడు చెకుముకి సైన్స్ పరీక్ష

ప్రజాశక్తి - నిజాంపట్నం

జెవివి ఆధ్వర్యంలో ఈ నెల 21న స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చెకుముకి సైను పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జెవివి మండల అధ్యక్షులు దబ్బకూటి హరిబాబు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 8, 9, 10తరగతుల నుండి ఎంపికైన ముగ్గురు విద్యార్థులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జెవివి గౌరవ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, కార్యదర్శి ప్రసాద్, హుస్సేన్, కుమార్, సత్యనారాయణ, విజయలక్ష్మి చంద్రయ్య పాల్గొన్నారు.

చెరుకుపల్లి : నేడు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహిస్తున్నట్లు జెవివి మండల ప్రధాన కార్యదర్శి కుంచా వెంకట రామ్మోహన్రావు, కాటూరి నాగేశ్వరావు తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి జ్యోతి

పారిశుధ్యం మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జ్యోతి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం బుధవారం నిర్వహించారు. 11గంటలకు జరగాల్సి ఉండగా కోరం లేకపోవడంతో 12గంటలకు అతి కష్టం మీద ప్రారంభమైంది. అరకొర ఎంపీటిసిలు హాజరయ్యారు. దాదాపు 80శాతం పంచాయతీ సర్పంచులు హాజరు కాలేదు. వివిధ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి నివేదికలను అందించాల్సిన అధికారులు సగం మంది హాజరుకాలేదు. ఎంపిడిఒ దేవసేనకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు. వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు ప్రజలపై దాడి చేస్తున్నడంతో ఆరోగ్య శాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ జ్యోతి సూచించారు. కార్యక్రమంలో ఎంపీటిసిలు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ సందర్భంగా పూజ చేస్తున్న కిరణ్‌కుమార్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు. మౌంట్ ఫోర్డ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ ప్రసాద్ పూజా కార్యక్రమం నిర్వహించి అందరికీ ఆశీస్సులను అందించారు. ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గాన్ని మానవాళి అనుసరించాలని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలని అన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జాన్ పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న కాపు సంఘం నేతలు

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడిన ఒంటరి వితంతు కాపు మహిళలు 14మందికి రు.లక్ష విలువైన లక్ష్మి గ్రైండర్లు, ఉష కుట్టు మిషన్లును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాపు సంఘం గౌరవ అధ్యక్షులు పర్వతరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ కాపులు ఆర్థికంగా పురోగతి చెందడం కోసం సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, ఇనుపగోళ్ళ రంగారావు, మారిశెట్టి రాఘవరావు, తోట రామాంజనేయులు, తులసి సాయి దాసు, ఇమ్మడిశెట్టి లక్ష్మణరావు, కోటికలపూడి సురేష్, గోపాలం వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, లక్కాకుల వెంకటరావు, తోట బాబి, గణపవ రవి, బీమా కోటేశ్వరావు పాల్గొన్నారు.

26 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవటంతో ఈ నెల 26 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె జరుగుతుందని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం కె.సుబ్బరాయుడు అధ్యక్షన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019లో వైయస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పెద్ద తేడా లేదని, రెండు ఒకటేనని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపల్ కార్మికులకు లక్ష రూపాయలు ఇచ్చినా తక్కువని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయకుండా సిఎం జగన్ మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి రిలే నిరాహార దీక్షలు, మున్సిపల్ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయ ముట్టడి దశలవారీగా అనేక ఆందోళనలు చేశామన్నారు. మూడు సార్లు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖ మంత్రి చర్చలకు పిలిచి ఏ ఒక్క సమస్యా పరిష్కారం చేయలేదని, ఈ నెల 14న జరిగిన చర్చల్లో కూడా ఫలితం లేదన్నారు. దీంతో మున్సిపల్ కార్మికులు రోడ్డెక్కే పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 30 ప్రకారం స్కిల్, సెమీ స్కిల్ ఇస్తానని 2022లో చెప్పారని, ఇప్పటికి కూడా అమలు చేయటం లేదన్నారు. క్లాప్ డ్రైవర్లకు జీవో నెంబర్.7 ప్రకారం రూ.18 వేలు, కోవిడ్ కార్మికులకు రూ.15 వేల వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్‌లోకి చేర్చాలని ఇవేమీ పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వందే బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఇ.నాగయ్య, పి.ఏడుకొండలు, యు.కుమారి, టి.విజయమ్మ ఎం.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- జెఎసి జిల్లా నేతల డిమాండ్ - కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె ప్రారంభం

బాపట్లలో మాట్లాడుతున్న మజుందర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి ప్రకాశం జిల్లా నేతలు డిమాండ్ చేశారు. జెఎసి ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె బుధవారం ప్రారంభమైంది. సమ్మె కార్యక్రమానికి సమగ్ర శిక్ష జెఎసి ప్రధాన కార్యదర్శి యు కళ్యాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, ఎపిటిఎఫ్, ఎస్‌టియు, జనవిజ్ఞానవేదిక జిల్లా నాయకులు ఏవి.పుల్లారావు, పలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జేఏసీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు, సభ్యులు ఎన్.మధు, ఎన్.చంద్రశేఖర్, కె.శ్యాంబాబు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

బాపట్ల: సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద శిబిరం ఏర్పాటు చేశారు. సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఉద్యోగులు తప్పని సరి పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. సమ్మెకు యుటిఎఫ్, ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

మందులపై జిఎస్‌టి ఎత్తేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి డిమాండ్
- సమ్మెలో మెడికల్ రిప్రజెంటేటివ్స్

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మందుల ధరలను తగ్గించి, వైద్య పరికరాలపై జిఎస్‌టి తొలగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. జాతీయ ఫెడరేషన్ ఎఫ్ఎంఆర్ఎఐ పిలుపు మేరకు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఒంగోలు కలెక్టరేట్ వద్ద సమ్మెలో పాల్గొన్నారు. తొలుత స్థానిక ఏనుగు చెట్టు నుంచి కలెక్టరేట్ వరకు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమ్మెకు యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి అధ్యక్షత వహించారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ న్యాయమైన డిమాండ్ల సాధనకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ సమ్మెలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ నుంచి కృష్ణారెడ్డి, రవి, రిటైలర్స్ అసోసియేషన్ నుంచి సుబ్బారావు, సతీష్, ఎల్ఐసి నుంచి పారా శ్రీనివాసరావు పాల్గొని మద్దతు తెలియజేశారు. రాఘవేంద్ర శ్రీనివాస హాస్పిటల్ డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు సంఘీభావం ప్రకటించారు. సమ్మెలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉదయ్ కిరణ్, సహ కార్యదర్శి ఐ.కృష్ణమోహన్ కోశాధికారి వి.ఆంజనేయులు, సభ్యులు జిలానీబాషా, సురేంద్ర, గోపీనాథ్, నరసింహ, మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శంకర్‌నాయక్

'మేదర వృత్తిదారులకు న్యాయం చేస్తా..'

ప్రజాశక్తి-మార్కాపురం

మేదర వృత్తిదారులకు న్యాయం చేస్తామని ఎస్టీ కమిషన్ మెంబర్ వడితే శంకర్‌నాయక్ అన్నారు. అటవీ అధికారులతో కొంత ఇబ్బంది జరుగుతుందని, దీనిపై జాతీయస్థాయిలో చర్చిస్తామని చెప్పారు. బుధవారం రాత్రి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గిద్దలూరు ప్రాంతంలోని ఎరుకలు, యానాదులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా యానాదులు, ఎరుకుల తరఫున పాల్గొన్న ప్రతినిధులు సమస్యలను వివరించారు. సమావేశంలో సబ్ డిఎఫ్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి రవికుమార్, డిటిడబ్ల్యుఓ జగన్నాధ రావు, మార్కాపురం డిప్యూటీ తాసిల్దార్ పర్వీనా పాల్గొన్నారు.

నిరసన దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న పుల్లారావు

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

కలెక్టరేట్ వద్ద పెన్షనర్ల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈపిఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలు కరువు భత్యంతో కలిపి ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎవి పుల్లారావు డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్ల విద్రోహ దినం - నిరసన దీక్షను చేపట్టారు. కార్యక్రమానికి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు అధ్యక్షత వహించారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య, ట్రెజరీ శాఖ గౌరవాధ్యక్షులు సుబ్బా రావు, అధ్యక్షులు జి.అంజయ్య, కార్యదర్శి వై. రామారావు, అసోసియేషన్ నాయకులు కె.దేవ దానం, జి.నరసయ్య, ఎస్.నరసింహం పాల్గొన్నారు.

కోవిడ్ కార్మికుల

పెండింగ్ వేతనాలు చెల్లించండి

యూనియన్ గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కోవిడ్ కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ వేతనం వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో కోవిడ్ కార్మికుల నగర కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి టి. విజయమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019 నుండి కోవిడ్ ద్వారా నియమితులైన పారిశుధ్య కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకోవాలన్నారు. ఈనెల 26 నుంచి జరిగే సమ్మెలో కోవిడ్ కార్మికులు కూడా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యూనియన్ నగర కార్యదర్శి యు.రత్నకుమారి, బి.దివ్య, మనోజ్, ఈ.మనోహర్, సరిత, కె.వంశీ శ్రీలక్ష్మి, టి.మరియమ్మ, కోవిడ్ కార్మికులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్ చేస్తున్న దృశ్యం

జోనల్ లెవల్ క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సమీపంలోని మిల్లంపల్లి ఇలాకాలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో బుధవారం థర్డ్ జోనల్ లెవల్ గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గురుకులం డిఎస్ రాంమోహన్‌రెడ్డి, ఐటిడిఎ పీవో డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, డిటిడబ్ల్యూవో జగన్నాథరావు, మిల్లంపల్లి సర్పంచ్ ఏకుల జయమ్మ ముసలారెడ్డిలు ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్, ఆర్చరీ, కబాడీ, బ్యాట్‌మెంటన్, అథ్లెటిక్స్ మొదలగు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుస్ సలాం ఖాన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటిసి చేకూరి విజయభాస్కర్, గురుకులం కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్ రవి, దోర్నాల ఏకలవ్య మోడరన్ స్కూల్ ప్రిన్సిపాల్ సామ్యూల్ జోబ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై జగన్‌రెడ్డి ఉక్కుపాదం: నూకసాని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలపై కక్ష గట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరంకుశ, పెట్టుబడిదారీ విధానాలకు నిదర్శనమని టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారానికి, వారి సంక్షేమానికి పూర్తి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.